క్లుప్తంగా

కబడ్డీ విజేత నంద్యాల జట్టు



విజేత జట్టుకు నగదు అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో వెలసిన హజరత్ శ్రీ సయ్యద్ షా అల్లాబకాష్ ఖాద్రి స్వామివారి ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం ప్రారంభమైన ఏపీ, తెలంగాణా రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. మొదటి, రెండవ, మూడవ, నాల్గవ స్థానాల్లో నంద్యాల పట్టణానికి చెందిన గీతా మాధూరి, హంటర్, ప్యాపిలి మండలం, డోన్ మండలం చిన్న మల్కాపురం జట్లు కై వసం చేసుకున్నాయి. విజేత జట్లకు దాతలు సాయి భారతి రెడ్డి, రామమహేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, మోహన్‌రెడ్డి, సుధాకర్, క్రిష్టారెడ్డి సహకారంతో వరుసగా రూ. 35 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు, రూ.6వేల చొప్పున అందజేశారు.

చురుగ్గా సీసీ రోడ్ల పనులు



ముదిగేడు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

సంజామల: మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎమ్మె ల్యే కాటసాని రామిరెడ్డి పర్యటించినప్పుడు పలు కానీలలో డ్రైనేజీ, సీసీ రోడ్లు వేయించాలని ప్రజలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గడపగడప మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు కాలనీలలో చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

సన్మానం



బాబుల్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

బేతంచెర్ల: పట్టణంలోని అమ్మవారిశాలలో ఇటీవల రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్‌గా నియమించబడిన బాబుల్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘం, వాసవీ మహిళా మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కందగడ్డల మోహన్‌రావు, గురవయ్య, గుండా జయచంద్రయ్య, సభ్యులు శేఖరయ్య, సముద్రాల మద్దిలేటిస్వామి , శేషఫణి, బళ్లాని సూర్య, రాజేంద్ర తదితరులు బాబుల్‌రెడ్డికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

నాగ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామ సమీపాన వెలసిన బ్రహ్మ సూత్ర సహిత మరకత నాగలింగేశ్వరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు భవనాశి నాగ మహేష్ దర్శించుకుని పూజలు చేశారు. అంతకుముందు ఆయనకు ఆలయ ధర్మ కర్త చిన్ని శేషఫణి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయన కు స్వాగతం పలికారు. ఆలయాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని నాగమహేష్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు సుబ్బన్న, నాగ వెంకటేశ్వర్లు, ఎల్ల స్వామి పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

డోన్ : ప్రభుత్వాసుపత్రిలో ప్రార్థన సమయం సంస్థ నిర్వాహకులు జాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చేపట్టే పౌష్టికాహారం పంపిణీ కొనసాగింది. గర్భిణులు, బాలింతలతో పాటు రోగులకు రొట్టె, గుడ్లు, పప్పు పంపిణీ చేశారు. ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన దివంగత రామాంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారుడు జయసూర్య ఆర్థిక సాయంతో పౌష్టికాహారం పంపిణీ చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హనీఫ్ తెలిపారు.

కార్మికులకు న్యాయం చేయాలి

బనగానపల్లె రూరల్ : ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా కేంద్రం ప్రభుత్వం విడుదల చేసిన జీవో 106-(1),(2)ను వెంటనే రద్దు చేసి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సుధాకర్, యల్లయ్యలు కోరారు. స్థానిక పాండురంగస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవో మూలంగా ట్రాన్స్‌పోర్ట్‌రంగంపై ఆధారపడిన కార్మికులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య, నాగేష్, మధు, హాజీబాషా, ప్రసాద్, దస్తగిరి, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపాడు అభివృద్ధి... భళా!

- మౌలిక వసతులతో కళకళ లాడుతున్న ఫ్యాక్షన్ గ్రామం
- రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు... ఏళ్లనాటి సమస్యలు పరిష్కారం
- ప్రభుత్వ కార్యాలయాలతో పట్టణాన్ని తలపిస్తున్న వైనం
- సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పల్లెలకు పట్టణ శోభ సంతరించుకుంది. పట్టణాలతో సమానంగా పల్లెల్లోనూ మౌలిక వసతులు కల్పించడంతో గ్రామీణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ఫ్యాక్షన్‌తో మగ్గిన భీమునిపాడు నేడు అభివృద్ధి బాట పట్టింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో అభివృద్ధికి ఆమడ దూరం అన్న చందంగా ఉన్న భీమునిపాడులో అభివృద్ధి భళా అనే జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో రూ. 2 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాల కల్పనతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో ఏళ్లనాటి సమస్యలు పరిష్కారం అయ్యాయి. పరిపాలనకు గ్రామ స్థాయిలో వికేంద్రీకరణ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను అమల్లోకి తీసుకరాడంతో గ్రామంలో రూ. 73.94 లక్షలతో సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను అన్ని హంగులతో నూతన భవనాలు నిర్మించారు.

తీరిన ఏళ్లనాటి కష్టాలు..

గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీరోడ్లతో ఆయా కాలనీల ప్రజలకు శాశ్వత అంతర్గత రోడ్ల కష్టాలు తొలగిపోయాయి. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే వీధుల్లో వర్షపునీరు నిల్వ చేరి ప్రధాన పిల్లలు ఆయా కాలనీల్లో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మురుగునీటి నిల్వలతో అనారోగ్యాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఆయా కాలనీల ప్రజలు సమస్యలతో సహజీవనం చేశారు. ప్రజలు సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారు. సీసీరోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, తదితర సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేయించారు. గ్రామంలో ఆయా కాలనీలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేందుకు జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 43 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు శంకుస్థాపన చేయగా త్వరలో పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి అయితే ప్రజలకు తాగునీటి కష్టాలు తీరిపోయినట్లే. గతంలో పొలాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో రైతులు రసాయన ఎరువులు, పంట ఉత్పత్తులు తరలించుకునేందుకు అగచాట్లు పడేవారు రైతులు. అన్నదాత ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ. 40 లక్షలతో మాడాల, గోవిందిన్నె పొలాలకు గ్రావెల్ రోడ్లు వేయడంతో పొలాలకు వెళ్లేందుకు రైతులకు మార్గం సుగమమైంది.



రూ. 23.94 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం



రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం

భీమునిపాడులో జరిగిన అభివృద్ధి పనులు

- రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయానికి నూతన భవనం
- రూ. 23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ. 40 లక్షలతో గోవిందిన్నె, మాడాల పొలాలకు ఫీల్డ్ రస్తాలు
- ఓవర్‌హెడ్ ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 43 లక్షల నిధులు మంజూరు
- రూ. 10 లక్షలతో మసీదు వరకు సీసీరోడ్డు నిర్మాణం
- రూ. 5 లక్షలతో మినరల్‌వాటర్‌ప్లాంట్
- రూ. 10 లక్షలతో ఆర్బీ నుంచి పద్మనాభ స్వామి ఆలయం వరకు స సీసీరోడ్డు ఏర్పాటు
- రూ. 10 లక్షలతో బీసీ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణం



ఆదామ కంపెనీ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్‌వాటర్ ప్లాంట్



కాలనీలో మెరుస్తున్న సీసీ రోడ్డు

ప్రజలకు అన్ని వసతులు కల్పించాం



గత టీడీపీ హయాంలో గ్రామం అభివృద్ధిలో అన్ని విధాలా వెనుకబడి ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేసింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తుండడంతో టీడీపీ వీడి కాటసాని వెంట నడిచాను. ఇప్పటికే గ్రామంలో రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

– అనిల్‌కుమార్‌రెడ్డి, భీమునిపాడు

రైతుల కష్టాలు తీర్చారు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో గ్రామంలో ఆర్‌బీకే, పొలాలకు వెళ్లేందుకు ఫీల్డ్‌రస్తాలు ఏర్పాటయ్యాయి. ఎమ్మెల్యే సాయం మరువం.

– చిన్న నరసింహారెడ్డి, భీమునిపాడు

ఎస్సీ, బీసీ కాలనీల్లో మౌలిక సదుపాయాలు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించింది. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేందుకు రూ. 43 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తి అయితే గ్రామస్తులకు శాశ్వతంగా తాగునీటి కష్టాలు తీరినట్లే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– వీరారెడ్డి, భీమునిపాడు



రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం



రూ.23.40 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే

ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు

- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె : మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పలుకూరులో నిర్మించిన నూతన ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభోత్సవానికి ముస్తాబయ్యాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో సచివాలయం, ఆర్బీకే, సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయ, రూ.23.40లక్షలతో చేపట్టిన రైతుభరోసా కేంద్రం భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. అదేవిధంగా గ్రామంలో వివిధ కాలనీల్లో రూ.1.48 కోట్లతో చేపట్టిన నిర్మించిన సీసీ రోడ్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ భవనాలతోపాటు సీసీ రోడ్లను సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభిస్తారని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బూత్ కమిటీ కన్వీనర్లు తదితర నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు

ఉత్సాహంగా ఈత పోటీలు



విజేతలకు బహుమతలను అందజేస్తున్న చైర్మన్ రాజేష్, కమిషనర్ జయరామ్



ఈతల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డోన్ టౌన్ : పట్టణంలోని డాక్టర్ రామసుబ్బయ్య తోటలో రూ.1.90 కోట్లతో అత్యాధునికంగా నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ఇటీవల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్రెండ్లీ ఈతపోటీలు నిర్వహించారు. వివిధ స్కూళ్ల నుంచి 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. శ్రీసుధ స్కూల్ విద్యార్థులు భరత్, జగన్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలువగా శ్రీఅక్షర స్కూల్ విద్యార్థి విజయ్ తృతీయ స్థానంలో నిలిచాడు. వీరిని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ డాక్టర్ జయరామ్ సత్కరించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షాధిక్, మిట్టా ఉమామహేశ్వరి, మేకల విమల తదితరులు పాల్గొన్నారు.

రూ. 1.14 కోట్లతో పురాతన ఆలయాల పునర్నిర్మాణం





నూతనంగా నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయం, అన్ని హంగులతో నిర్మించిన సోమేశ్వర, సీతారామ ఆలయాలు

- నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు
- హాజరుకానున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: మండలంలోని లింగాల గ్రామంలో పురాతన ఆలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో రూ. 1.14 కోట్లతో సోమేశ్వర, లక్ష్మిచెన్నకేశవ, శ్రీరామ, గణపతి, లింగమయ్య, నాగసుబ్రహ్మణ్యస్వామి ఆలయాల పునర్నిర్మాణం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కావడంతో అన్ని హంగులతో ఆలయాలను నిర్మించారు. ఈ మేరకు సోమవారం నుంచి మూడు రోజులపాటు ఆయా ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభంకానున్నాయి. మొదటి రోజు 19న గోపూజ, గంగానయనం, గణపతిపూజ, యాగశాల ప్రవేశం, ప్రదోశకాల పూజలు, జలాధివాసము, ఆదివాసహోమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 20న మహాలింగార్చన, అభిషేకాలు, దీక్షాహోమం, గణపతి, రుద్ర, నారాయణ ఆంజనేయ హోమాలు ఉంటాయి. 21వ తేదీన మూల మంత్ర ప్రాణ ప్రతిష్ట కళాహోమం , జప పారాయణ, చండీహోమం, విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రతిష్టోత్సవాలకు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు డీవీ శేషిరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన భక్తులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాప్తాడుకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



డోన్: ఎంపీ పోచాతో కలిసి రాప్తాడుకు బయలుదేరుతున్న మంత్రి బుగ్గన



డోన్‌లో నుండి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

డోన్ / బనగానపల్లె : అనంతపురం జిల్లా రాప్తాడులో ప్రతిష్టాత్మకంగా ఆదివారం నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభకు డోన్, బనగానపల్లె నియోజకర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభ ప్రత్యేకతను సంతరించుకుంది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా చూసి ప్రసంగాన్ని వినేందుకు పార్టీ నాయకులు, కార్యక్రలతోపాటు అభిమానులు సైతం ఉత్సాహంగా వెళ్లారు. ప్రతి పల్లె నుంచి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ తరలివెళ్లారు. సెలవు దినంతోపాటు పెద్దఎత్తున ప్రజలు రాప్తాడుకు వెళ్లడంతో గ్రామాలు, పట్టణాలు జనం లేక బోసిపోయాయి.

మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్థానిక స్వగ్రుం నుంచి రాప్తాడుకు పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివెళ్లారు. మంత్రి బుగ్గనతోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవికి శోర్‌రెడ్డి పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుండి బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాల నుండి 150 బస్సులు, 280 ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు సిద్ధం బహిరంగ సభకు తరలివెళ్లారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీలు రేగటి రాజశేఖర్ రెడ్డి, గోకుల్ లక్ష్మి, జెడ్పీటీసీలు బద్దల రాజ్‌కుమార్, బోరెడ్డి శ్రీరాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి దిలిప్ చక్రవర్తి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణ మూర్తి, మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, డోన్, ప్యాపిలి వ్యవసాయ సలహామండలి చైర్మన్‌లు చంద్రన్న యాదవ్, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టుపసాద్ తదితరులు వెళ్లారు.

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడు బహిరంగ సభకు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా హుసేన్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, నాయకులు దస్తగిరి, సురేంద్రనాథ్‌రెడ్డి యాకోబ్, ఎద్దులన్న, పరమేష్, వైస్ ఎంపీపీ రంగస్వామి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, శ్రీరాములు, రాజు, తిమ్మయ్య తదితర నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

ప్యాపిలి: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు వేలాదిగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. డోన్ నియోజకర్గం నుంచి వెళ్తున్న వారికి పోతుదొడ్డి వద్ద భోజనం ఏర్పాటు చేశారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు భోజన ఏర్పాట్లను పరిశీలించారు.

బనగానపల్లె : అనంతపురం జిల్లా రాప్తాడు ఆదివారం నిర్వహించే సిద్ధం బహిరంగ సభకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి 50 నుంచి వంద వరకు తక్కువ లేకుండా 150 బస్సులు, 250 ప్రత్యేకవాహనాల్లో సిద్ధం సభకు బయలుదేరారు.

కొలిమిగుండ్ల: అనంతపురం జిల్లా రాప్తాడులో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ సిద్ధం సభకు ఆదివారం కొలిమిగుండ్ల మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో బస్సులతోపాటు వందలాది సొంత వాహనాల్లో తరలివెళ్లారు. రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు రాయలసీమ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు వెళ్లడంతో ఇళ్ల వద్దే ఉన్నవారు టీవీల్లో కార్యక్రమాన్ని తిలకించారు.

అవుకు: అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం భారీ బహిరంగ సభకు అవుకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, ఉప్పలపాడులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు 17 బస్సులు, వాహనాల్లో భారీగా బయలు దేరారు. నాయకులు పురుషోత్తం నాయుడు, రాము, వడ్డెపుల్లయ్య, వల్లపురెడ్డి రామిరెడ్డి, పార్థు, నాగేశ్వర్ రెడ్డి అయ్యపురెడ్డి తదితరులు రాప్తాడుకు వెళ్లారు.

కోవెలకుంట్ల: అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభకు కోవెలకుంట్ల మండలం నుంచి ప్రజలు భారీగా తరలి వెళ్లారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు 15 బస్సులు, 40 ప్రత్యేక వాహనాలలో సిద్ధం సభకు తరలివెళ్లారు.



బేతంచెర్ల : రాప్తాడుకు బయలుదేరిన దుర్గాపేట కాలనీ వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్యాపిలి: గుడిపాడు నుంచి బస్సులో వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



లక్ష్మీపల్లి: రాప్తాడుకు బయలుదేరుతూ ఉత్సాహంగా జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు



కోవెలకుంట్ల: రేవనూరు నుంచి తరలి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



బనగానపల్లె: జిల్లెల్ల గ్రామం నుంచి సిద్ధం సభకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



కొలిమిగుండ్ల : సభకు వెళుతున్న గొర్విమానుపల్లె నాయకులు



అవుకు: రాప్తాడుకు బస్సుల్లో బయల్దేరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు పీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటిపూట ఏడు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, నొస్సం , పేరుసోముల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా వేళలు వివరించారు. ముక్కమల్ల, వసంతాపురం, కమలపురి, ఆల్వకొండ, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, అక్కంపల్లె, రామిరెడ్డిపల్లె తదితర పీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ తెలిపారు.